జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 25 | ఏప్రిల్, 2025 | పేజీలు 6

## తెలంగాణ విజయ డెయిరీ పాడి రైతుల సమీక్షా సమావేశం

2 లో



# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలి



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

సీరియల్ నెంబర్ ప్రకారం రైతుల దగ్గర నుంచి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

తల్లాడ మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, తల్లాడ మండలంలో పర్యటించారు. కుర్నవల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం బైక్ పై ప్రయాణించి ఐకేపి ఆధ్వర్యంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిష్టర్లు, ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల లెక్కలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో స్పష్టమైన వివరాలు ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే, కొనుగోలులో సమస్యలు సృష్టించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా

–మిగతా 5లో

## పహల్గాం ఉగ్రవాదు దోషులను కఠినంగా శిక్షించాలి

6 లో

ఎమ్మెల్యే మట్టా

మృతుల కుటుంబాలకు కొవ్వొత్తుల ర్యాలీతో సంతాపం



## మామిడి పండ్ల మార్కెట్‌ను వినియోగించుకోవాలి



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

సహజ సిద్ధంగా పండిన మామిడి పండ్ల విక్రయం

వివిధ సీజన్ లలో వచ్చే పండ్లను మార్కెట్ లో అమ్మేలా చర్యలు

ఖమ్మం నగరంలో మామిడి పండ్ల మార్కెట్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రైతులు, వినియోగదారులు మామిడి పండ్ల మార్కెట్ ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం నగరం రోటరీ నగర్ లో గల వీధి వ్యాపారుల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోటరీ నగర్ లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో 30 పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్ ను నూతనంగా ఏర్పాటు చేసుకున్నామని, మొదటి రోజున మూడు స్టాల్ లలో రైతులు పండ్ల అమ్మకం చేపట్టారని, విస్తృత ప్రచారం కల్పించి రైతులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి మొత్తం స్టాల్‌లు

–మిగతా 2లో

## సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు అధికారికంగా 67 టీఎంసీల కేటాయింపు

సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మాణానికి సాంకేతిక అనుమతులు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లాలోని సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు 67 టీఎంసీలు కేటాయిస్తూ కేంద్రం అధికారికంగా నిర్ణయం తీసుకుందని, దాంతోపాటు సీతమ్మ సాగర్ బ్యారేజ్ నిర్మాణానికి సాంకేతిక అనుమతులు మంజూరు చేసిందని

–మిగతా 2లో

## ఉపాధి పని దినాలను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని దినాలను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ జీ.నాగేంద్ర సూచించారు. మండలం లోని కోనాయిగూడెం గ్రామంలో గురువారం ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. మస్టర్ రికార్డులను పరిశీలించారు. కూలీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... కూలీలు ప్రభుత్వం విధించిన నిబంధనలు ప్రకారం పనులు చేయాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం కూలీల వేతనాలు పెంచినట్లు తెలిపారు. పనులు కొలతలు ప్రకారం తప్పకుండా చేయటంతో పాటు, సమయ పాలన పాటించాలని సూచించారు. ఎండ తీవ్రత కు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి క్షేత్ర సహాయకుడు తిగుళ్ల భాస్కర్, వడ్లమూడి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, మేట్లు పాకనాటి సీతారామిరెడ్డి, కర్ల బాలస్వామి, బిందె ముత్తయ్య, ఆనం వెంకటరెడ్డి, చింతమళ్ల యశోధ, వుల్లోజి రమ, చింతమళ్ల వెంకటరమణ, మందడి చంద్రయ్య, కర్ల సుశీల, పగడాల సైదులు, బిందె నరేష్, ఉపేంద్ర, సునీత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మామిడి పండ్ల మార్కెట్‌ను వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

నిండుగా పండ్ల వ్యాపారం జరిగేలా చూడాలని తెలిపారు. ఖమ్మం పరిసర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడికి విచ్చేసి పండ్లు విక్రయిస్తారని కలెక్టర్ తెలిపారు. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ అందుబాటులోకి వచ్చిందని, దళారులు లేకపోవడంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, వినియోగదారులకు సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్లు అందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మామిడి పండ్ల మార్కెట్ మాత్రమే కాకుండా మామిడి సీజన్ ముగిసిన తర్వాత వివిధ సీజన్లలో వచ్చే ప్రత్యేకమైన పండ్లు జామ, సీతాఫలం, బొప్పాయి వంటివి రైతులు నేరుగా వచ్చి ఇక్కడ విక్రయించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వ్యాపారులకు పండ్ల కవర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్, స్థానిక కార్పొరేటర్ నీరజ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు అధికారికంగా 67 టీఎంసీల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి..)

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం ద్వారా ఖమ్మం జిల్లాలోని వేల ఎకరాల బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ కార్యక్రమాన్ని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కేంద్రానికి స్పష్టమైన సమాచారం ఇప్పించి, వారిని ఒప్పించి అధికారిక అనుమతులు సాధించారని ప్రకటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి ఉత్తం ను అభినందించారు. మంత్రి ఉత్తం ప్రయత్నం ద్వారా భవిష్యత్తులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున బీడు భూములు సాగు చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది అని డిప్యూటీ సీఎం తెలిపారు. దశాబ్దాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం మూలంగా అధికారిక అనుమతులు సాధించడం అభినందనీయం అన్నారు.

## 43వ డివిజన్‌లో అక్రమ నిర్మాణాల తొలగించిన మున్సిపల్ అధికారులు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగర అభివృద్ధికి, సులభమైన రవాణా ప్రజలకు భద్రత కల్పించేందుకు వరుసగా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో నగరపాలక సంస్థ పరిధిలోని 43వ డివిజన్‌లోని ప్రధాన రహదారిపై ప్రజా ప్రయాణానికి అడ్డంగా మారుతున్న అక్రమ దుకాణాలు, బోర్డులు, రాంపులు తదితర నిర్మాణాలను గుర్తించిన అధికారులు ఈ నిర్మాణాల వల్ల సంబంధిత ప్రాంతంలో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతున్నందున దీనిని దృష్టిలో ఉంచుకొని, గురువారం ఉదయం టౌన్ ప్లానింగ్ అధికారుల ఆధ్వర్యంలో, ఖమ్మం నగరపాలక సంస్థ సిబ్బంది సహకారంతో ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ప్రజలకు ఒక విజ్ఞప్తి చేస్తోంది: రహదారులపై అక్రమంగా నిర్మించిన రాంపులు, షెడ్లు, వ్యాపార బోట్లు మొదలైనవి తక్షణమే స్వయంగా తొలగించుకోవాలని, లేకపోతే



చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరిస్తోంది. నగరాన్ని శుభ్రంగా, సురక్షితంగా మరియు ట్రాఫిక్ రహితంగా ఉంచేందుకు ప్రజల సహకారం అత్యవసరం అన్నారు.

## తెలంగాణ విజయ డెయిరీ పాడి రైతుల సమీక్షా సమావేశం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక స్థానిక విజయ డెయిరీ పాల కేంద్రం, పొన్నేకల్లు గ్రామంలో పాడి రైతులతో సమావేశం చేయనైనది. ఇట్టి సమావేశంలో పాడి రైతులు తెలంగాణ రాష్ట్ర విజయ డెయిరీ చైర్మన్, గుత్తా అమిత్ రెడ్డి, విజయ డెయిరీ పాడి రైతుల అభివృద్ధికీ తొడ్పాగా గేదె పాలకు ఇటీవల ధర ₹5/- పెంచడంతో పాటు అన్ని విధాలా సహాయ సకరాలు అధించడం జరుగుతుంది అని తెలియజేశారు. దానికి పాడి రైతులు ఆనందం వ్యక్తం చేసినారు. అలాగే సొసైటీ రిజిస్ట్రేషన్ కోసం పాడి రైతులు తీర్మానించగా దీనికి చైర్మన్ అభినదించడం జరిగింది. ఖమ్మం జిల్లా పట్టణంలోని వి.డి.ఓ కాలనీ దగ్గర వెజిటబుల్ మార్కెట్ ప్రాంగణంలో విజయ తెలంగాణ డెయిరీ పార్లరు, చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ మరియు ముఖ్య ఆతిధిగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తనయుడు తుమ్మల యుగేందర్, యువజన నాయకుడు పువ్వాడ దుర్గాప్రసాద్, డీసీసీ ప్రెసిడెంట్ మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మరియు నన్నపూనేని నరేందర్, కార్పొరేటర్ చేతుల మీదుగా ప్రారంభించి వినియోగదారులకు అందుబాటులో నాణ్యమైన విజయ డెయిరీ పాలు, పాల ఉత్పత్తులను అందించేలా విజయ డెయిరీ పార్లరును ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలియజేయడమైనది. అదేవిధంగా త్వరలో పట్టణ ప్రాంతంలో మరికొన్ని విజయ డెయిరీ పార్లర్లు ఏర్పాటు కానున్నాయని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర విజయ డెయిరీ చైర్మన్,గుత్తా అమిత్ రెడ్డి, ఖమ్మం డెయిరీ ప్లాంటులోని కంప్రెసర్, ప్యాకేజింగ్, కోల్డ్ రూమ్స్, బాయిలర్ ప్రాంతం పరిశీలించి ఉద్యోగులతో ప్లాంట్ గురించి అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఉపసంచాలకుల కార్యాలయ ప్రాంగణంలో పాడి రైతులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధ్యక్షులు, పాల ఉత్పత్తి దారులు, పాడి రైతులు యొక్క సమస్యలు, విజయ డెయిరీ అభివృద్ధికి సహకరించే సూచనలు అడగగా దానికి పాడి రైతులు వివిధ అభిప్రాయాలు తేలియజేసారు. తెలంగాణ రాష్ట్ర విజయ డెయిరీ చైర్మన్, గుత్తా అమిత్ రెడ్డి, పాడి రైతులను ఉద్దేశించి పాల బిల్లులు గత కొంత కాలంగా అలస్యమైనదీ



కానీ ఇపుడు అలాంటి పరిస్థితి నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పాల బిల్లులు సకాలంలో ఆదిస్తున్నామని తేలియజేసారు. ఇందిరా మహిళా డెయిరీ చైర్మన్ ని కలిసి తెలంగాణ విజయ డెయిరీకీ గత సేకరణ కంటే ఇపుడు మహిళా సంఘాల ద్వారా గననియంగా సేకరణ చేసి విజయ డెయిరికీ పంపిస్తున్నామని. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రోత్సహంతో మధిర నియోజవర్గంలోని మహిళా సంఘాలకు ఇంటికి రెండు గేదలను అందించనున్నారని తెలియజేసారు, చైర్మన్ తెలంగాణ విజయ డెయిరీ పాల సేకరణ, అమ్మకాలు పట్టణ స్థాయిలోనే కాక గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరణ చేయుటకు గ్రామీణ ప్రాంత పాడి రైతులు చేయూతనివ్వాలని కోరడం జరిగింది తద్వారా విజయ డెయిరీ అభివృద్ధి, పాడి రైతుల సంక్షేమ కోసం విజయ డెయిరీ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదనరావు, జనరల్ మేనేజర్ హైదరాబాద్, న్యూరిద్దీన్, అడిషనల్ డీ.ఆర్.డీ.ఓ , కోర్లకుంట్ల నాగేశ్వర రావు, చెర్మన్, క్యాటిల్ బ్రీడ్ అసోసియేషన్, ఖమ్మం. పి.మోహన్ మురళి,విజయ డెయిరీ, ఉప సంచాలకులు డెయిరీ మేనేజర్, మల్లు మురళీకృష్ణ. డెయిరీ ఇంజనీర్ నాగమణి. జూనియర్ హనుమంత్. సేల్స్ ఇన్చార్జ్ బి.కృష్ణ. పి.అనిత కుమారి, యస్.నాగశ్రీ. బి.శ్రీలత, పి.అప్పారావు. వి.మురళి కృష్ణ. బి.భాస్కర్ రావు. పాడి రైతులు పాల్గొన్నారు.

## పర్యావరణంపై ఆ కుటుంబానికి ప్రత్యేక శ్రద్ధ

### తాత అడుగుజాడల్లో మనవరాలు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక పద్మశ్రీ వనజీవి రామయ్య దశదినకర్మ సందర్భంగా మూడువేల మొక్కలు, జ్యూట్ బ్యాగులు అందించిన బొడ్డుపల్లి రమేష్ గౌతమి దంపతులు మూడువేల పండ్ల మొక్కలతోపాటు జూడ్ బ్యాగులను పద్మశ్రీ మన జీవి రామయ్య మనవరాలు బొడ్డుపల్లి గౌతమి రమేష్ అందించారు. ఇటీవల పద్మశ్రీ వనజీవి రామయ్య గుండెపోటుతో మృతి చెందగా ఆయన దశాదినకర్మను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మనవరాలు బొడ్డుపల్లి గౌతమి రమేష్ తాత పర్యావరణహితంపై చూపిన శ్రద్ధను కొనసాగింపుగా మూడువేల జ్యూట్ బ్యాగులను, పండ్ల పూల మొక్కలను అక్కడికి వచ్చిన వారికి అందించారు. దశాదినకర్మకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఆ మొక్కలను తీసుకొని సంతోషం వ్యక్తం చేశారు. పర్యావరణంపై ఆ కుటుంబానికి ఉన్న శ్రద్ధను కొనియాడారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రాజకీయ ప్రముఖులు అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.





# రైతుల భూములను భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం

## జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ

### నాగులవంచ వివిసి కళ్యాణ మండపంలో భూ భారతి అవగాహన సదస్సు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. గురువారం జిల్లా రెవెన్యూ అధికారిణి, చింతకాని మండలం నాగులవంచ లోని వివిసి కళ్యాణ మండపంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు. భూములకు సంబంధిం చిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగు తుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో




పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టం లో కీలక అంశాలు, చట్టంలోని వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల ఎంపిడివో శ్రీనివాసరావు, తహసీల్దార్ కె. అనంత రాజు, వ్యవసాయ శాఖ అధికారిణి మానస, ఏపిఓ శ్రీనివాసరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించిన బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం ప్రాంతంలో పర్యాటకులు, హిందువులపై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడిని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు తీవ్రంగా ఖండించారు. దాడిలో 28 మంది అమాయకుల ప్రాణాలు తీయడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని విచారణ వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు భారత ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ఇలాంటి సమయంలో భారతీయులంతా ఐక్యంగా ఉండాలని అన్నారు. ఈ దాడులు చూస్తే మాటలు కూడా రావడం లేదని విచారణ వ్యక్తం చేశారు. ఇది టూరిస్ట్ ల పై జరిగిన దాడి కాదని యావత్ దేశంపై జరిన దాడిగా



అభివర్ణించారు. ఎవరు ఊహించని విధంగా భారత్ ప్రతీకారం ఉంటుందని ఉగ్రవాదం కోసం ఉపయోగిస్తున్న భూభాగాన్ని మోడీ ప్రభుత్వం నాశనం చేస్తుందని, దాడి చేసిన ఉగ్రవాదులను వెతికి వెంటాడుతుందన్నారు. ఉగ్రవాదానికి మతం లేదని కుహనా సెక్యులర్ మేధావులు పదేపదే మాట్లాడు తుండడం దేనికి నిదర్శనమని వారిని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఈ దుష్కరకు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని భారత పౌరులు ఎవరు అధైర్య పడకుండా ఉగ్రవాదంపై ముక్తకంఠంతో ఏకం కావాలన్నారు. నరేంద్ర మోడీ సర్కార్ ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపుతుందని విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ హుటా హుటిన భారత్ చేరుకొని ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించడం మోడీ గారికి ఈ దేశం పైన, ఈ దేశ ప్రజలపైన ఉన్నటువంటి ప్రేమను అర్థం చేసుకోవాలన్నారు. భారత ప్రధాని ప్రియతమ నరేంద్ర మోడీ పాక్ కట్టడికి 5 కఠినమైన నిర్ణయాలు గత కాంగ్రెస్ ప్రభుత్వం లో జరిగిన సింధు జలాల ఒప్పందం నిలుపుదల, అలాగే వాగా అట్టారీ చెక్ పోస్ట్ మూసివేత, పాక్ పౌరులకు వీసాలు రద్దు, దేశంలోని పాకిస్తానీలు ఈదేశం వదిలి వెళ్ళిపోవడానికి 48 గంటల సమయం, పాకిస్తాన్ దౌత్యవేత్తల బహిష్కరణ, హై కమిషన్లో దౌత్య సిబ్బంది కుదింపు, వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకొని ఉగ్రవాదులకు ఆవాసం కలిపిస్తున్నటువంటి పాకిస్తాన్ కు గట్టి బుద్ధి చెప్పారని, రాబోయే కాలంలో ఎవరైనా ఈ దేశం పై దాడి చేయాలన్న ఆలోచన రాకుండా చేసే ఖటిన నిర్ణయాలు మోడీ గారు తీసుకుంటున్నారని ప్రజలు ధైర్యంగా ఉండాలన్నారు.

## యస్.బి.ఐ.టి. లో నేడు జాతీయ స్థాయి ఆరోహన్ టెక్నికల్ సింపోజియం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఈ నెల 25వ తేదీన ఆరోహన్ 2025 పేరుతో యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో జాతీయ స్థాయి టెక్నికల్ సింఫోజియంను నిర్వహిస్తునట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా యస్.బి.ఐ.టి విద్యార్థులతో పాటు ఖమ్మం జిల్లాలోని ఇతర విద్యార్థులకు సాంకేతిక పోటీలైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్, స్లైడ్ డెక్, కోడింగ్ క్లబ్, టిక్నికల్ క్విజ్తో పాటు ట్రేజర్ హంట్, ఫ్రేమ్మేక్స్, స్నాప్ షాట్ మొదలగు పోటీలను నిర్వహిస్తునట్లు తెలిపారు. వీటితో పాటు ఇన్నోవేటివ్ ప్రాజెక్ట ప్రదర్శన కూడా ఏర్పాటుచేసారని తెలిపారు. విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయటానికి, వారు సాంకేతిక అవగాహన పెంపొందించుకోవటానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థిని విద్యార్థుల ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.




## ఖమ్మం ప్రశాంతి హాస్పిటల్‌కి ఐఎస్ఓ, ఎన్ఏబిహెచ్ గుర్తింపు

### పలువురు అభినందనలు






**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక .ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్ లోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ కి ఐఎస్ఓ, ఎన్ఏబిహెచ్ గుర్తింపును పొందినట్లు హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ కేసోజ్ భారత్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం నగరం తో పాటు ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వరంగల్ నల్గొండ కృష్ణా జిల్లాలతో పాటు ఉమ్మడి రాష్ట్రంలోనే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు అత్యాధునిక వైద్యం అందించామని పేర్కొన్నారు. అందరికీ అతి తక్కువ ఫీజులు తో వైద్యం చేసినందుకు యాజమాన్యాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అభినందిస్తూ ఐఎస్ఓ డైరెక్టర్ అభినందనలు తెలిపారని డాక్టర్ భరత్ బాబు తెలిపారు .నాణ్యత నిజాయితీ నిబద్ధత కలిగిన వైద్యులు ఉండడంతో ప్రశాంతికి అరుదైన గౌరవం లభించిందని ఈ సందర్భంగా వైద్యులకు డాక్టర్ భరత్ బాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ బసవయ్యా చౌదరి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ హేమంత్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ జీవన్ కుమార్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో ఘనంగా శ్రీమంతాలు, అన్నప్రాసనల వేడుకలు..



**తల్లాడ, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి న్యూస్):** మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామంలో అంగన్వాడి సెంటర్ 4లో సీమంతాలు, అన్నప్రసనలు, అక్షరాభ్యాసాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సత్యవతి మాట్లాడుతూ పోషకాహారం వాటిలో తక్కువ ఖర్చులో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం గురించి చిరు ధాన్యాలు ఆకుకూరలు ఎలా పెంచుకోవాలి ఆరోగ్య లక్ష్మి భోజనం వంద రోజుల్లో ప్రాముఖ్యత బాలికల సంరక్షణ ఎండాకాలంలో బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అన్నారుగూడెం సెక్రటరీ వెంకటేశ్వర్లు. మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు విపరీతంగా ఉన్నందున బాలింతలు సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాంబాయి. అంగన్వాడి టీచర్ సైదమ్మ. వివిధ సెంటర్ల టీచర్స్. ఆశ వర్కర్ అంజమ్మ. గర్భిణీ స్త్రీలు. బాలింతలు పాల్గొన్నారు.



## అమాయకులపై దాడి మానవత్వాన్ని మంటగలిపింది..

### కాంగ్రెస్ యువజన నేత ఆడపా అనిల్ చౌదరి..



**తల్లాడ, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి న్యూస్):** అమాయకులపై దాడి మానవత్వాన్ని మంట గలిపిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన ఉగ్రవాద దాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దాడిలో ఇప్పటి వరకు 25 మందికిపైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయిన దురదృష్టకర ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సమేతంగా విహారయాత్రకు వెళ్లిన పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడి మానవతా విలువలపై జరిగిన దాడిగా భావించాలి. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. "ఇది మోడీ ప్రభుత్వానికి మరియు వారి నిఘా వ్యవస్థకు ఘోరమైన వైఫల్యానికి నిదర్శనం. దేశ ప్రజల భద్రతను నిర్ధారించాల్సిన కేంద్ర ప్రభుత్వ బాధ్యతను నిర్వర్తించడంలో ఘోరంగా విఫలమయ్యారు," "ఈ అమానుష ఘటనలో బాధితుల కుటుంబాలకు తక్షణమే న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, భద్రతా వ్యవస్థను సమీక్షించి మరింత బలోపేతం చేయాలి," అలాగే, "దేశ పౌరుల ప్రాణాలు కేంద్ర ప్రభుత్వానికి ప్రాధాన్యం కావాలి. ప్రజలలో భద్రతపై నమ్మకాన్ని పునరుద్ధించడానికి కేంద్ర ప్రభుత్వం చొరవచాలి" సత్తుపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ తరపున అమాయకులపై జరిగిన ఈ దాడికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి. మృతల కుటుంబాలకు యువజన కాంగ్రెస్ తరఫున వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం.

## రిపోర్టర్ రాజేష్ ను పరామర్శించిన జర్నలిస్ట్ కమిటీ

### అర్థిక సహాయం అందించిన పవన్ రెడ్డి, అంజయ్య

**కూసుమంచి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలంలోని జర్నలిస్ట్ గా పని చేస్తున్న బోడియతండాకు చెందిన భూక్యా రాజేష్ ను కూసుమంచి మండలం జర్నలిస్ట్ కమిటీ బాధ్యులు గురువారం పరామర్శించారు. రాజేష్ ఇటీవలే కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఖమ్మం రూరల్ మండలం అరెకోడుతండాలో విశ్రాంతి తీసుకుంటున్న రాజేష్ ను కూసుమంచి మండలం జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. రోడ్డు ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం వారు అర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా మిత్రులకు కచ్చితంగా అండగా ఉంటామని హామినిచ్చారు. అర్థిక సహాయం అందించిన మిత్రులకు రాజేష్ , వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



## నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

### వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎండ లేని సమయాల్లోనే కాంటా వేయాలి

### జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర బృందం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోనీ తన ఛాంబర్ లో ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర బృందంతో, ఐ.కె.పి., ప్యాక్స్, డి.సి.ఎం.ఎస్., మెప్మా, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు పౌరసరఫరాల కమీషనర్ కార్యాలయం నుంచి డిప్యూటీ కమీషనర్, జనరల్ మేనేజర్ ప్రొక్యూర్ మెంట్, ఎస్.డబ్ల్యూ.సి జనరల్ మేనేజర్ కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నేలకొండపల్లి మండలంలోని అరుణాచల రైస్ మిల్లును తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు రికార్డు పరిశీలించిన రాష్ట్ర బృందం ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు సీరియల్ నెంబర్ పాటించాలని, కాంటా వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశించిన రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ఎండ ప్రభావం తీవ్రంగా ఉన్నందున వృద్ధులను ఎవ్వరిని కొనుగోలు కేంద్రాల వద్ద ఉంచకూడదని, ఎండ లేని సమయాల్లోనే కాంటా వేయాలని, రైతులకు త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్ అందుబాటులో ఉంచాలని సూచించారు. రైస్ మిల్లుల వద్ద కొనుగోలు కేంద్రం నుంచి వచ్చిన ధాన్యం త్వరితగతిన అన్ లోడ్ చేసి వివరాలను ఓపిఎంఎస్ లో అప్ డేట్ చేసుకోవాలని, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బియ్యం మే నెల వరకు చెల్లించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, ఇప్పటి వరకు రైతుల వద్ద నుంచి 29 వేల 695 టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, జిల్లాలో 799 మంది రైతుల నుంచి 6 వేల 165 క్వింటాళ్ల సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 3 కోట్ల 8 లక్షల 25 వేల 600 రూపాయలు బోనస్ రూపంలో చెల్లించామని తెలిపారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల డిప్యూటీ కమీషనర్ కొండలు రావు, జనరల్ మేనేజర్ నాగేశ్వర్ రావు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, డిప్యూటీ తహసిల్దార్ (సిఎస్.), ఖమ్మం రూరల్, నేలకొండపల్లి సి.ఎస్. ఆర్.ఐ, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

### భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ఖమ్మం ఆర్డీఓ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** భూ వివాదాల పరిష్కారానికి నూతన ఆర్.ఓ.ఆర్. భూ భారతి చట్టం ఉపయోగపడుతుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. గురువారం బోనకల్ మండల కేంద్రంలోనీ ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూలి 18 రాష్ట్రాల భూ చట్టాలు పరిశీలించి, ఎంతో మంది మేధావులు, రైతులు, అధికారుల సూచనలతో భూ భారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందని, భూ భారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ధరణి చట్టంతో అనేక సమస్యలు పరిష్కారం కాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వీరి సమస్యలు పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంతకుముందు ఆర్డీఓ నరసింహారావు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. భూ భారతి చట్టంలో రికార్డుల నిర్వహణ, సవరణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టతవస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత, బోనకల్ మండల ప్రత్యేక అధికారి విజయ భాస్కర్ రెడ్డి,తహసీల్దార్ పున్న చందర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, ఎంపిడివో రమాదేవి, ఎంఏఓ వినయ్ కుమార్, ఎన్ఎస్పీ డిఇ వెంకటేశ్వర్లు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వర రావు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో సింహాద్రిని పరామర్శించిన నారపోగు వెంకట్

### గ్రామ ప్రజలకు అండగా ఉంటున్న యువనేత..

**తల్లాడ, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన గొల్లమందల సింహాద్రిని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అనుచరుడు, కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ గురువారం పరామర్శించారు. అనారోగ్య కారణంగా హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను వెంకట్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఆయనకు వైద్య ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల నగదును అందించారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని, అధైర్య పడోద్దని, ధైర్యంగా ఉండాలని ఆభయం కల్పించారు. స్వగ్రామానికి చెందిన ప్రజలకు నేనున్నాను అంటూ ఆర్థిక సాయం అందిస్తూ గ్రామంలో ప్రజలందరికీ చేదోడువాదోడుగా ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ నాయకులు శేషు పాల్గొన్నారు.



# ఘనంగా పోషణ పక్వాడ మహోత్సవ కార్యక్రమం



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని గోల్ తండ గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నాడు పోషణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. పోషణ పక్వాడ కార్యక్రమం సందర్భంగా పోషణ కార్యక్రమాలు పోషక పదార్థాలకు సంబంధించి వివిధ రకాలైన వంటకాలు, పౌష్టికాహారం, పోషణ పదార్థాలు, తయారు చేసి గోల్ తండ అంగన్వాడి కేంద్రంలో ప్రదర్శించినారు , గర్భిణీ స్త్రీలకు పట్టు చీరలు పెట్టి, వారి పిల్లలకు అన్నప్రసన, అక్షరాభ్యాస కార్యక్రమం చేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోషకార పక్షోత్సవం మరియు 1000 రోజుల సంరక్షణ పిల్లల్లో బలహీనత లోపాన్ని తగ్గించుట, లబ్ధిదారులు స్వయంగా తమ యొక్క డేటాను నమోదు చేసుకోవాలి పిల్లల్లో ఉభయకాయాన్ని తగ్గించడానికి తమ యొక్క జీవనశైలిని మార్చుకోవాలని తల్లిదండ్రులకు మహిళా శిశు సంక్షేమ అధికారులు సూచించారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది,మండల స్పెషల్ ఆఫీసర్ దాసరి పుల్లయ్య, అగ్రికల్ %ూూ% సీతారాంరెడ్డి, ఏ సిడిపిఓ ఉదయశ్రీ,, ప్రైమరీ హెల్త్ సెంటర్ నర్స్, నిర్మల జ్యోతి, సూపర్వైజర్స్ పి సావిత్రి, ఎం సావిత్రి, పి లక్ష్మి, ఏఎన్ఎం సీత అంగన్వాడీ టీచర్స్ మలుసూరమ్మ,, పద్మ, రేణుక, ఆశ, నాగేంద్ర, పద్మకుమారి, రమ, నాగమణి, నిర్మల, ఆశవర్కర్లు, గ్రామ పెద్దలు, బాలింతలు, మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలి

(మొదటి పేజీ తరువాయి..)

శుభ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, తల్లాడ మండల తహసీల్దార్ సురేశ్ కుమార్, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పుల్లయ్యబంజర ఐకెపి సెంటర్ ను సందర్శించిన డీఏవో

**కల్లూరు, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని పుల్లయ్య బంజర ఐకెపి సెంటర్ ను డీఏవో పుల్లయ్య గురువారం సందర్శించారు.ధాన్యం కొనుగోలు సెంటర్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు జరుగుతున్నాయా లేదా గన్ని సంచులు రైతులకు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి నాణ్యమైన ధాన్యాన్ని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఐకెపి సిబ్బందికి తెలియజేశారు.కాంటాలు వేసిన ధాన్యం వెంటనే ఎగుమతి చేయాలని,మిల్లర్లు ఎటువంటి ఇబ్బందులకు గురిచేసిన మాకు తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏడీఏ శ్రీనివాసరెడ్డి,ఏవో రూప,ఏఈవో, ఐకెపి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# దాడులకు కారణం మతమే, మతవిద్వేషాలు నశించాలి మానవత్వం వర్ధిల్లాలి

## పాకిస్థాన్లో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించిన

## సామాజిక కార్యకర్త అంబేద్కర్ వాది పదముత్తుం కిరణ్ కుమార్

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** దాడులకు కారణం మతమే మతవిద్వేషాలు నశించాలి మానవత్వం వర్ధిల్లాలి అని అంబేద్కర్ వాదుల సమావేశంలో గురువారం కిరణ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో, భారత దేశంలో మతం అనే విద్వేషం నశించాలి మానవత్వం వర్ధిల్లాలి మతం అనేది వ్యక్తిగతంగా సరైనది సామాజికంగా సరైనది కాదు ఒక వ్యక్తికి కుటుంబానికి సమస్య వస్తే ఏ మతమైనా ఏ కులమైనా ఇంటి పక్కన ఉన్న వ్యక్తులే ఆదరణగా ఉంటారు మతం ఎప్పుడు ఏ వ్యక్తికి అవసర పడదు క్రైస్తవులైన, ముస్లింలైన, హిందువులైన మతం దేనికి ఉపయోగపడదు మతం వ్యక్తిగతం మాత్రమే అందుకే అంబేద్కర్ ఒక కులం మీద మతం మీద రాజ్యాన్ని సృష్టించలేం అసమానతలకు కారణం కులమతాలే అని తెలియజేశారు జమ్ము కాశ్మీర్ లో జరిగిన సంఘటన హేయమైన చర్య ముస్లిం ఉగ్రవాదులు కావచ్చు మరెత్తర కుట్రైన కావచ్చు భారతావని మీద దుశ్చర్యని ముక్తకంఠంతో భారతీయులందరూ ఖండించవలసిన అవసరం ఉంది దానితోపాటు మతం పేరుతో ఉన్మాదం సృష్టించే వ్యక్తుల మీద యుద్ధం ప్రకటించే అవసరత కూడా ఉంది మనిషి బ్రతకడానికి అవసరాలకు మతం ఉపయోగపడదు, ఆదరణ ఉపయోగపడుతుంది భిన్నత్వంలో ఏకత్వం, లౌకికతత్వం మన ఊపిరి మతసామరస్యం భారతావని ప్రాణం ఆ దిశగా కొనసాగలి, మానవత్వంతో భారతవని నిర్మించబడాలని మన ఆశయ సాధనలో మానవత్వమే గెలవాలని మన దేశం గెలవాలని మనస్ఫూర్తిగా ఆశిద్దాం పోరాడుదాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మానవతావాదులు ఉండేటి ధర్మరాజు, ఆనందరావు, గుమ్మడి బాబురావు, పదముత్తుం సామెల్, సంఘ సంక్షేమ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పహల్గాం ఉగ్రదాడి మృతులకు కూసుమంచిలో కోవత్తులతో ర్యాలీ

## ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**కూసుమంచి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయక పర్యటకులు మృతి చెందిన ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ గురువారం కూసుమంచి శివాలయం ఆర్చి నుండి బస్టాండ్ సెంటర్ వరకు జాతీయ జెండాలు చేత పట్టుకొని భారత్ మాతాకీ జై అంటూ భారీగా క్యాండిల్ ర్యాలీ ని నిర్వహించారు.ఈ ర్యాలీలో ఉగ్రదాడిని ఖండిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాడిలో మృతి చెందినవారికి శ్రద్ధాంజలి అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఉగ్రదాడికి పాల్పడిన దుండగులకు కఠిన శిక్షలు విధించాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోగడ్డం వెంకటేశ్వర్లు, చెన్న మోహన్, పోశం నాగార్జున,చవడవరపు రమేష్,వీరవల్లి వెంకన్న, కాగేంద్రనాథ్, అర్వపల్లి వెంకటేశ్వర్లు, కోత్తురు కిషోర్,కూరపాటి నరేష్, భాస్కర్, ఆడప శివ, గడిపల్లి గంగాధర్,బారి సురేష్, శ్రీను, నాగేశ్వరావు అలాగే స్థానిక మహిళలు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీ కి మద్దతు తెలిపారు.

# “స్త్రీ “టీ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి



**కల్లూరు, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన “స్త్రీ టీ” షాప్ లను గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని స్త్రీ టీ షాపులను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజదేవి,ఏపిఎమ్,సిసి,కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు,మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సంగీతద, భరతనాట్య నృత్య వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం లో కైరలీ అకాడమీ వారి 9వ వార్షికోత్సవ వేడుకలు పిల్లలు, తల్లితండ్రుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పిల్లలచే చేపట్టిన భరతనాట్య సంగీత కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమము నందు హార్వెస్ట్ టెండర్ రూట్స్ స్కూల్ విద్యార్థిని చిరంజీవి రాచకొండ నిధి శ్రీ నందన చే భరతనాట్య నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది.







# ఫౌండ్రి వెంకటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా బస్టాండ్‌లో మజ్జిగ పంపిణీ



**కల్లూరు, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** మండుతున్న ఎండల్లో ప్రయాణికుల కు, ఆర్టీసీ సిబ్బందికి వడదెబ్బ నుండి ఉపశమనం కల్పించాలి అనే సంకల్పంతో తన పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న మార్త. వెంకటేశ్వరరావు గురువారం కల్లూరు బస్టాండులో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. గత రెండేళ్లుగా మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరఫునప మార్త వెంకటేశ్వరరావు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో ఆనందంగా, సంతోషకరంగా జరుపు కోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మజ్జిగ దాత అయిన మార్త వెంకటేశ్వరరావు దంపతులకు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు పసుమర్తి చంద్రావు,యాసా శ్రీకాంత్, జొన్నలగడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిండిప్రోలు గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో జిలేటెన్ స్టిక్స్ కలకలం

### టాస్క్ ఫోర్స్ తనికెల్లో పట్టుబడ్డ సూర్యాపేటకు చెందిన వ్యక్తి

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి :** సూర్యాపేట గ్రామానికి చెందిన రూపాని శ్రీనివాస్ అనే వ్యక్తి జిలేటెన్ స్టిక్స్ తో పట్టుబడిన సంఘటన పిండిప్రోలు గ్రామంలో వెలుగు చూసింది వివరాల్లోకెళ్తే గురువారం ఖమ్మం టాస్కోర్స్ సిఐ తిరుపతి, ఎస్సై రామారావు, ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బందితో తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు యోగ సెంటర్ సమీపంలో ఓ వ్యవసాయ క్షేత్రం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా పిండిప్రోలు సూర్యాపేటకు చెందిన రూపాని శ్రీనివాస్ అనే వ్యక్తి కంప్రెసర్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తుంటాడు ఇదే క్రమంలో ఈరోజు కంప్రెసర్ బండి తోపాటు జిలిటన్ స్టిక్స్, తూటాలు, వాటికి సంబంధించిన మెటీరియల్ అంతా కూడా జిలిటన్ స్టిక్స్ 320 స్టిక్స్, కంకులు టీకాకు వైర్, మూడు బండిల్స్ తో పట్టుబడడం జరిగింది. సదరు వ్యక్తి కొనుగోలు చేసి తీసుకువస్తుండగా టాస్క్ ఫోర్స్ సిబ్బంది చాకచక్యంగా పట్టుకొని నిందితున్ని తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై కూచిపూడి జగదీష్ కు హాజరు పరిచినట్లు ఖమ్మం టాస్కోర్స్ సిఐ తిరుపతి, ఎస్సై రామారావు, హమీద్ తెలిపారు.



# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా

**ంసత్తుపల్లి, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి) :** ఏఐసీసీ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ పట్టణంలోని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం సాయంత్రం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నినాదాలు చేసుకుంటూ ర్యాలీ తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు అందించిన రాజ్యాంగ హక్కులను భంగం కలిగిస్తున్నారు అంటూ, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే నిరుపేదలకు చాలా అన్యాయం జరుగుతుందని, రాజ్యాంగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మార్పు చేయొద్దని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. దేశం రాష్ట్రంలో మత విద్వేష పార్టీలను ముఖ్యంగా బిజెపి పార్టీని తరిమికొట్టాలని, స్వతంత్ర సమరయోధుడు గాంధీని కించపరుస్తూ వారి త్యాగాలను అవమాన పరుస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు అందించిన మానవ హక్కులను కాలరాస్తున్న తరుణంలో నేటి సమాజం మనందరం కలిసికట్టుగా, గ్రామ గ్రామాన,గడపగడపకు దేశం గొప్పతనం, మహనీయుల త్యాగాలను, బాపూజీ కన్న కలలు, అంబేద్కర్ రాజ్యాంగ హక్కులు ప్రజలకు తీసుకొని రావాలని, తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలు మాత్రమే కాకుండా ఇవ్వని హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు గురించి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉందని వారందరూ ఉండటం, సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు నేను ఉండటం ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం రావడం అదృష్టమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమల ఆనందబాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా ,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి గంగ్ర విజయ సారధి రెడ్డి,రఫీ యునిస్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు సందీప్ గౌడ్, దోమ దీపక్ తదితరులు ఉన్నారు.




# ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా వేజండ్ల సాయి కుమార్

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం ప్రతినిధి, ((ప్రజా జ్యోతి) :** స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు బుధవారం ఉదయం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాయల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకొంటున్న జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాయల నాగేశ్వరరావు లు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించబడిన వెజండ్ల సాయి కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేసినారు వారు మాట్లాడుతూ.. జిల్లాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యాలని, యువతను రాజకీయాలలోకి తీసుకురావాలని మా మద్దతు యూత్ కాంగ్రెస్ కు ఎల్లవేళలా ఉంటుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దర్శి చెన్నారావు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీకుమార్, యిజ్జగాని సత్యం, క్రాంతి, బెజ్జం గంగాధర్,రామకృష్ణ, జిల్లా మైనారిటీ కార్యదర్శి షఫీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పహల్గాం ఉగ్రవాదు దోషులను కఠినంగా శిక్షించాలి

### ఎమ్మెల్యే మట్టా

### మృతుల కుటుంబాలకు కొవ్వొత్తుల ర్యాలీతో సంతాపం

**సత్తుపల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో అమాయకులైన ప్రజలు 28 మందిని టూరిస్ట్ లను హత మార్చిన ఘటనపై సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం తీవ్రంగా వ్యతిరేకరించారు. మృతుల కుటుంబాలకు నిరసనగా విద్యార్థులు, పట్టణ మండల ప్రజల అందరితో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ పట్టణంలో నిర్వహించి, స్థానిక అంబేద్కర్ వద్ద ఘన నివాళు లర్పించి,సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశానికి మత విద్వేషాలతో అవమానం జరిగిందని, అమాయకులను బలి తీసుకున్నారని, ఏ మతం అని అడిగి చంపేసేయటం హేయకరమైన చర్య అని ఖండించారు. మతాలు అన్నీ ఒకటే,మతాలు వేరు చేసి రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తీర్చలేని అన్యాయం జరిగిందని వాపోయారు. అమాయక పౌరులు, పర్యాటకులపై అతి క్రూరంగా చంపటానికి ప్రపంచ దేశాలే ఖండిస్తున్నాయని, అలాంటి వాళ్లను అంతం చేసేంతవరకు వదిలిపెట్టకూడదని అన్నారు. ద

దేశంలో మత కల్లోలం సృష్టిస్తున్నారని,దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని, దేశాన్ని ముక్కలు చేయాలని పాకిస్తానీ ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని,వారి ఆటలు ఇక సాగవని, భారతదేశ ప్రజలందరూ బాయ్ బాయ్ అంటూ జీవనం సాగిస్తున్నామని ఉగ్రవాదులను వెంటనే అరెస్టు చేసి,ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీ అన్ని కులాల మత పెద్దలు సేవ్ ఇండియా, మృతులకు సంతాపం, ఫ్లాగ్ కార్డులతో నినాదాలు చేస్తూ పట్టణమంతా ర్యాలీతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కమల్ పాషా, రఫీ,యునిస్ పట్టణంలోని విద్యార్థులు, ప్రముఖ రాజకీయవేత్తలు, నాయకులు హాజరైనారు.




